క్లుప్తంగా

ముత్యాలమ్మ ఆలయంలో భక్తుల రద్దీ



ముత్యాలమ్మను దర్శించుకుంటున్న భక్తులు

మొగల్తూరు: మండలంలోని ముత్యాలపల్లిలో ఉన్న శ్రీబండి ముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకునేందుకు ఆదివారం భక్తులు భారీగా తరలివచ్చారు. అమ్మవారి ఉపాలయమైన మరిడీ మహాలక్ష్మి అమ్మవారి జాతరను శనివారం నిర్వహించడంతో భక్తులు తమ మొక్కులు తీర్చుకునేందు రావడంతో అమ్మవారి ఆలయం కిటకిటలాడింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ కమిటీ చైర్మన్ కొల్లాటి రామారావు, ఈవో డి.రామకృష్ణంరాజు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

తిరునక్షత్ర ఉత్సవాల ప్రారంభం



నరసాపురంలో గ్రామోత్సవం నిర్వహిస్తోన్న దృశ్యం

నరసాపురం: పట్టణంలోని ప్రసిద్ధ శ్రీ ఆదికేశవ ఎంబేరుమానార్ స్వామి వర్ల తిరునక్షత్ర ఉత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ నెల 26 వరకూ జరిగే ఉత్సవాలకు సంబంధించి తొలిరోజు బాలభోగం, స్వామి వార్లను తాయార్ల సన్నిధికి చేర్చడం వంటి కృత్యాలు నిర్వహించారు. అలంకార ఉత్సవం అనంతరం పల్లకిలో అగ్రహార ఉత్సవం ఘనంగా జరిపారు. ఆలయ ట్రస్టీ పుప్పాల ఆదినారాయణ, కార్యనిర్వాహణాధికారి చాగంటి సురేష్‌నాయుడు, అర్చకుడు సుదర్శనం శేషాచార్యులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

చిట్టవరంలో ఉచిత వైద్య శిబిరం



రోగులకు మందులు అందజేస్తున్న ఆర్డీవో దాసి రాజు

నరసాపురం రూరల్: వైద్యునిగా సేవలందిస్తూ మరోవైపు సేవాభావంతో ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటుచేసి పేదలకు వైద్య సహాయాన్ని అందించడం అభినందనీయమని భీమవరం ఆర్డీవో దాసి రాజు అన్నారు. ఆదివారం నరసాపురం మండలం చిట్టవరం గ్రామంలో చైతన్య ఆసుపత్రి వైద్యులు దాసరి కృష్ణ చైతన్య ఆధ్వర్యంలో చిరంజీవి యువసేన ఉచిత వృత్తి పన్నుల శిక్షణా భవనంలో ఏర్పాటుచేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆర్డీవో ప్రారంభించారు. ఈ సందర్భంగా రోగులను వైద్యులు కృష్ణ చైతన్య, రాంబాబు పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ తాడి లక్ష్మణరావు, ఎంపీటీసీ సభ్యుడు నక్కా లక్ష్మీనారాయణ, గ్రామ పెద్దలు పోలిశెట్టి సత్తిబాబు, గ్రంధి శ్రీనివాస్, చెన్నంశెట్టి నాగు, బొడ్డు కృష్ణ భగవాన్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమంతోపాటు అభివృద్ధికి ప్రాధాన్యం



సిమెంట్ రోడ్డును పరిశీలిస్తున్న జెడ్పీ చైర్మన్ కవురు శ్రీనివాస్

యలమంచిలి: జగనన్న ప్రభుత్వంలో సంక్షేమంతోపాటు అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు జెడ్పీ చైర్మన్, వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి కవురు శ్రీనివాస్ చెప్పారు. గడప గడపకూ మన ప్రభుత్వం నిధులు రూ.20 లక్షలతో మేడపాడులో నిర్మిస్తున్న సిమెంట్ రోడ్డు పనులను ఆదివారం ఆయన పరిశీలించారు. ఆయన వెంట వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు, స్థానిక సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్మన్ గుర్రాల వెంకట్రావు, ఎంపీటీసీ సభ్యురాలు డేగల సూర్యప్రభ, పంచాయతీ వార్డు సభ్యుడు గాది వరదయ్య ఉన్నారు.

వెంకన్నకు ఊంజల్ సేవ

కాళ్ల: కాళ్లకూరులోని శ్రీ వేంకటేశ్వరస్వామివారి దేవస్థానంలో శనివారం రాత్రి శ్రీ స్వామి, అమ్మవార్లకు సహస్ర దీపాలంకరణ సేవ (ఊంజల్ సేవ) వేద పండితుల నడుమ ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్‌కు చెందిన కూచంపూడి రంగరాజు, పద్మావతి దంపతులు, కఠారి సూర్యకాంతమ్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక దీపాలంకరణ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. పెద్దఎత్తున భక్తులు విచ్చేసి స్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ధర్మకర్తల మండలి అధ్యక్షుడు దండు వెంకటకృష్ణంరాజు, ధర్మకర్తల మండలి సభ్యులు, దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎం.అరుణ్ కుమార్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

లాభాల బాటలో అర్బన్ బ్యాంక్

- గతేడాది రూ.1.17 కోట్లు లాభం
- భారీగా రూ.20 కోట్లకు చేరిన డిపాజిట్ల సేకరణ
- రూ.21 కోట్ల ఇంటి రుణాల మంజూరు



ఎండు చేపల మార్కెట్ వద్ద ఉన్న ది నరసాపురం కో–ఆపరేటివ్ అర్బర్ సొసైటీ(అర్బన్ బ్యాంకు) కార్యాలయ భవనం

నరసాపురం: ది నరసాపురం కో–ఆపరేటివ్ అర్బర్ సొసైటీ(అర్బన్ బ్యాంకు) గత నెల మార్చి 31 నాటికి రూ.1.17 కోట్ల నికర లాభం గడించింది. బ్యాంకు చరిత్రలోనే ఇంత శాతం హెచ్చులో లాభాలు ఆర్జించడం ఇదే ప్రథమం. 20222–23 ఆర్థిక సంవత్సరం ముగింపు నాటికి రూ.1.17 కోట్లు లాభాలను చూడటమే కాకుండా డిపాజిట్లు సేకరణ రూ. 20 కోట్లకు చేరింది. 77 ఏళ్ల క్రితం ఏర్పడిన బ్యాంకు ఓ దశలో రాజకీయ జోక్యాలు, అవినీతి వ్యవహారాలతో మూసేసే దశను దాటుకుని నిలబడింది. మధ్య తరగతి వారికి ఇంటి నిర్మాణాలకు రుణాలు వేగంగా అందించడం, అతి తక్కువ వడ్డీలకు బంగారంపై రుణాలు అందించడం చేస్తున్నారు. రాష్ట్రంలో అనేక పట్టణాల్లో ఉన్న అర్బన్ బ్యాంకులు మూతపడినా నరసాపురం అర్బన్ బ్యాంకు మాత్రం ప్రజలకు సేవలందిస్తుంది. దీనికి కారణం 2006లో అప్పటిలో ఎమ్మెల్యేగా ఉన్న ముదునూరి ప్రసాదరాజు గాడిలో పెట్టే ప్రణాళిక తయారు చేశారు. అప్పటిలో బ్యాంకు సంక్షభంలోకి వెళ్లింది. అయితే బ్యాంకును సొసైటీగా మార్చి అప్పటిలో ముదునూరి బ్యాంకును సహకారశాఖ పరిధిలోకి తీసుకొచ్చేలా చేశారు.

రాజకీయ జోక్యాలకు చెక్ పెట్టి

బ్యాంకు సొసైటీ పరిధిలోకి తీసుకురావడమే కాకుండా, బ్యాంకుపై ఎలాంటి రాజ్యకీయ జోక్యాలు లేకుండా ముదునూరి చర్యలు తసీఉకున్నారు. 2006లో సొసైటీగా మర్చిన తర్వాత పాలకవర్గ చైర్మన్‌గా పట్టానికి చెందిన వ్యాపారవేత్త సాయినాథ్ ప్రసాద్‌ను చైర్మన్‌గా నియమించారు. చివరిదశలో ఉన్న ఆయన హయాం నుంచి భారీగా డిపాజిట్ల సేకరణ ప్రారంభమైంది. ప్రస్తుతం ఆయన తనయుడు ద్వారా హేమకుమార్ చైర్మన్‌గా ఉన్నారు. ప్రస్తుతం బ్యాంకు డిపాజిట్లు రూ.20.36 కోట్లకు చేరాయి. గడిచిన రెండేళ్ల కాలంలోనే రూ.5 కోట్లు వరకూ డిపాజిట్లు సేకరించడం బ్యాంకు చరిత్రలో రికార్డు గరిష్టంగా ఇంటి నిర్మాణాలకు రూ. 15 లక్షల రుణం గడిని మూడేళ్ల నుంచి పట్టణంలో ఇంటి నిర్మాణాలకు భారీగా రుణాలు అర్బన్‌బ్యాంకు ద్వారా అందిస్తున్నారు. ఇంటి నిర్మాణాలకు గరిష్టంగా రూ.15 లక్షల వరకూ, ఇంటి స్థలాల కొనుగోలుకు గరిష్టంగా రూ. 5 లక్షలు వరకూ రుణాలు ఇస్తున్నారు. ప్రస్తుతం రూ.20 కోట్లు వరకూ ఇంటి నిర్మాణాలకు రుణాలు ఇచ్చారు. రూ. 40 లక్షలు వరకూ బంగారు నగలపై రుణాలు ఇచ్చారు. బ్యాంకు రూ. 6 కోట్లు వివిధ జాతీయ బ్యాంకుల్లో డిపాజిట్ చేసింది.

చట్టప్రకారమే వ్యవహారాలు



బ్యాంకు వ్యవహారాలు పూర్తిగా నిబంధనలకు లోబడి చేస్తున్నాం. చట్ట ప్రకారం అన్ని కార్యకలాపాపాలు సాగడం వల్లే బ్యాంకు లాభాల బాట పట్టింది. ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు కృషివల్లే ఇది సాధ్యమైంది. ఆయన తీసుకున్న నిర్ణయాల కారణంగా బ్యాంకుపై నమ్మకం పెరిగి డిపాజిట్లు పెరిగాయి.

– ద్వారా హేమకుమార్, బ్యాంకు చైర్మన్

మరింత అభివృద్ధికి ప్రణాళిక



రానున్న రోజుల్లో బ్యాంకును మరింత అభివృద్ధి చేసే దిశగా ప్రణాళిక తయారు చేస్తున్నాం. రానున్న రోజుల్లో బ్యాంకును పూర్తిగా ఆన్‌లైన్ చేసే ఆలోచన ఉంది. గతంలో రూరల్ ప్రాంతంలో కూడా అప్పులు ఇచ్చేవాళ్లం. ఇప్పుడు అదిలేదు. పూర్తిగా పట్టణ ప్రాంతంలోనే కార్యకలాపాలు సాగుతున్నాయి. రాజకీయ జోక్యాలు లేకుండా ఉండడం వల్లే బ్యాంకు విజయాలతో ముందుకెళ్తుంది.

– కేఎస్ఎన్ ఆచార్యులు, బ్యాంకు కార్యదర్శి

పెన్నాడలో హృద్రోగ వైద్య శిబిరం



పెన్నాడలో వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు గుజ్జు రవి, చిత్రంలో సర్పంచ్ చిల్లా అనూష

పాలకోడేరు: సరైన ఆహారం తీసుకుంటూ, నిత్యం వ్యాయామం చేయడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని భీమవరానికి చెందిన కార్డియాలజీ వైద్యులు గుజ్జ రవి అన్నారు. బైట్ ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో పెన్నాడలో ఉచిత గుండె వ్యాధుల వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో సుమారు 100 వంద మందికి ఉచితంగా వైద్య పరీక్షలు చేసి మందులను పంపిణీ చేశారు. మరో 20 మందిని తదుపరి వైద్య పరీక్షల కోసం ఆసుపత్రికి రావాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని తొలుత గ్రామ సర్పంచ్ చిల్లా అనూష, మేనేజర్ అన్వేష్ బాబు, హెచ్ఆర్ రాజ్‌కుమార్, నాగమణి, కిరణ్, రఫి, దివ్య, ఎంపీటీసీ సభ్యులు ఆరేపల్లి పెద వెంకట స్వామి పాల్గొన్నారు.

గ్రామాల్లో 'జగనన్నే మా భవిష్యత్' సందడి



బల్లిపాడులో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ కవురు శ్రీనివాస్

పాలకొల్లు అర్బన్: 'అమ్మా... సీఎం జగన్ గారు అందిస్తున్న పథకాలు సక్రమంగా అందుతున్నాయా? మళ్లీ సీఎంగా జగన్ గారిని కోరుకుంటున్నారా?' అని జిల్లా పరిషత్ చైర్మన్ కవురు శ్రీనివాస్ ప్రశ్నించడంతో లబ్ధిదారులు నవ్వుతూ ఆనందంతో మాది జగన్ గారి పార్టీయేనండి అంటూ ఉన్నమట్ల శ్రీలక్ష్మి అనే మహిళ తన స్పందన తెలియజేసింది. పాలకొల్లు మండలం బల్లిపాడు రాజీవ్‌కాలనీలో ఆదివారం జిల్లా పరిషత్ చైర్మన్ కవురు శ్రీనివాస్ ఇంటింటికీ తిరిగి జగనన్నే మా భవిష్యత్– మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులను కలిసి వారి అనుమతితో ఇంటి గుమ్మం ముందు డోర్ స్టిక్కర్ అతికించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ బల్లిపాడు రాజీవ్‌కాలనీలో మురుగు డ్రెయిన్ సమస్యను త్వరలోనే పరిష్కరిస్తానని జిల్లా పరిషత్ చైర్మన్ కవురు శ్రీనివాస్ హామీ ఇచ్చారు. స్థానిక పెద్దలంతా కూర్చుని డ్రెయిన్ సమస్య పరిష్కారానికి సానుకూలంగా నిర్ణయం తీసుకుంటే జిల్లా పరిషత్ నుంచి నిధులు మంజూరు చేయించి డ్రెయినేజీ నిర్మాణ పనులు పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ నడపన గోవిందరాజుల నాయుడు, మాజీ ఎమ్మెల్సీ మేకా శేషుబాబు, గ్రామ సర్పంచ్ భూపతిరాజు ఇందిరాదేవి, వైసీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు భూపతిరాజు వేణుగోపాలకృష్ణంరాజు, మండల సచివాలయ కన్వీనర్ పార్శి వెంకటరత్నం, పార్టీ నాయకులు కాగిత అశోక్, బందెల రత్నబాబు, బందెల నరేష్, పాలపర్తి మాణిక్యాలరావు, వేళంగి నరసింహమూర్తి, బళ్ల వెంకట్రావు, అయినపర్తి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



కాళీపట్నం పడమరలో లబ్ధిదారులకు బ్రోచర్‌ను అందిస్తున్న నాయకులు



పాలకొల్లులో లబ్ధిదారుల ఇంటికి జగనన్న స్టిక్కర్ అంటిస్తున్న తాతాజీ

మొగల్తూరులో..

మొగల్తూరు: పేదల సంక్షేమమే పరమావధిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారని నాయకులు పేర్కొంటున్నారు. జగనన్నే మా భవిష్యత్–మానమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో నాయకులు, గృహ సారథులు, కన్వీనర్లు, వలంటీర్లు ఆదివారం మండలంలోని 21 సచివాలయాల పరిధిలో ఇంటింటికి తిరుగి లబ్ధిదారుల స్పందన నమోదు చేసుకున్నారు.

పెనుమంట్రలో..

పెనుమంట్ర: సంక్షేమ పాలన అందిస్తున్న వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి ప్రజలు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నారని ఎంపీటీసీ సభ్యురాలు మాంద్రు శాంతకుమారి చెప్పారు. మండలంలోని వెలగలవారిపాలెం గ్రామంలో ఆదివారం జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలను పారదర్శకంగా అందిస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని తిరిగి సీఎంను చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం బ్రోచర్‌లను అందజేశారు. కార్యక్రమంలో ఎస్సీసెల్ నాయకుడు మాంద్రు వెంకటేశ్వర్లు, గ్రామ కమిటీ అధ్యక్షుడు తాడి రాజారెడ్డి, గ్రామ కమిటీ కన్వీనర్ గోదాడ నాగన్న, వెలగల కనికిరెడ్డి, తేతలి వీర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యలమంచిలిలో..

యలమంచిలి: మండలంలోని 32 గ్రామాలలో 'జగనన్నే మా భవిష్యత్–మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమం ఉత్సాహంగా సాగుతుంది. వలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, పార్టీ నాయకులు ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం అమలుచేసిన, చేస్తున్న పథకాలను వివరిస్తున్నారు అలాగే ప్రభుత్వ పనితీరుపై వారి అభిప్రాయాలు తెలుసుకుంటున్నారు. ఈ విధంగా ఆదివారం మండలంలోని కనకాయలంక గ్రామంలో వైస్ ఎంపీపీ గొల్లపల్లి శ్రీనివాస రావు స్థానిక సర్పంచ్ మద్దా శ్రీనివాస రావుతో కలసి గ్రామంలోని ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించి ప్రజాభిప్రాయం సేకరించారు.

పాలకొల్లులో..

పాలకొల్లు సెంట్రల్: పట్టణంలోని 15వ వార్డులో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ తిరిగి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ జగనన్న స్టిక్కర్లను అంటించారు. వైఎస్సార్ సీపీ నాయకులు యడ్ల ధనకొండలరావు, పెట్టా కిరణ్, పినిశెట్టి బుజ్జి, పెట్టా మూర్తి, దేవరపు నాయుడు, టి.కృష్ణమోహన్, చెన్ను విజయ్ పాల్గొన్నారు.

శెట్టిబలిజలు ఐక్యం కావాలి



సిద్ధాంతంలో శెట్టిబలిజల ఆత్మీయ సమ్మేళనం

పెనుగొండ: శెట్టి బలిజలు పార్టీలకతీతంగా ఐక్యతతో చైతన్యవంతులు కావాలని శెట్టి బలిజ సంఘ రాష్ట్ర నాయకులు కడలి రామ నాగగోవిందరాజులు అన్నారు. ఆదివారం సిద్ధాంతంలో నిర్వహించిన పశ్చిమ గోదావరి జిల్లా శెట్టి బలిజల ఆత్మీ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోవిందరాజులు మాట్లాడుతూ ప్రతీ శెట్టిబలిజ సంఘం వద్ద జాతి పితామాహుడు దొమ్మేటి వెంకట రెడ్డి విగ్రహం ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు దొమ్మేటి వెంకట సుధాకర్, జక్కంశెట్టి రాజేంద్ర ప్రసాద్, ఇరగవరం జెడ్పీటీసీ సభ్యుడు పంపన అంజిబాబు, జిల్లా సంఘ అధ్యక్షుడు కుక్కల శ్రీనివాసు, కట్టా మల్లేశ్వరరావు, గూడూరి హనుమంతు, అప్పారి జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

సేవలే మానవత లక్ష్యం



ఉచిత దంత వైద్య శిబిరంలో పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

పెనుగొండ: మానవత పెనుగొండ శాఖ ఆధ్వర్యంలో సేవ కార్యక్రమాలే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు మానవత అధ్యక్షుడు, ఎస్వీకేపీ అండ్ పీవీ జూనియర్ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ బాలచందర్ సాదే అన్నారు. మానవత ఆధ్వర్యంలో పెనుగొండ రెడ్డి కల్యాణ మండపంలో ఆదివారం ఉచిత దంత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ప్రముఖ దంత వైద్యులు డాక్టర్ మేడపాటి మురళీ జోగిరెడ్డి, డాక్టర్ మేడపాటి షాలినీలే రోగులను పరీక్షించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కార్యదర్శి తానేటి భాస్కర్ కుమార్, కోశాధికారి బచ్చు నరసింహమూర్తి, రీజనల్ చైర్మన్ నరేంద్ర రెడ్డి, మండల చైర్మన్ తేతల వికే రంగారెడ్డి(దొరబాబు), అడ్వయిజరీ బోర్డు సభ్యుడు తానేటి దివాకర్ పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం



పెనుగొండ కళాశాల కూడలి వద్ద చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్ శ్యామలాసోనీ

పెనుగొండ: పెనుగొండ ఎస్వీకేపీ అండ్ డాక్టర్ కేఎస్ రాజు కళాశాల కూడలి వద్ద ఏఐటీసీసీ జిల్లా అధ్యక్షుడు నక్కా వినోద్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సర్పంచ్ నక్కా శ్యామలాసోనీ ఆదివారం ప్రారంభించారు. నిన్ను వలే నీ పొరుగువారిని ప్రేమించు అన్న ఏసుక్రీస్తు మాటలకు అనుగుణంగా తోటివారికి చేతనైనంత సహాయం చేయాలన్న ఉద్దేశంతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు ఏఐటీసీసీ జిల్లా అధ్యక్షుడు శర్మ తెలిపారు. కార్యక్రమంలో సంఘ పెద్దలు సత్యనారాయణ ప్రసాద్, మనస్వీ ప్రసద్, కృష్ణ ప్రభాకర్, విష్ణు, వేణు, వీడియో భాను, ప్రభకార్ భాగ్యలక్ష్మీ, లేఖనా శర్మలు, సహస్ర శర్మ తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన



అపార్ట్‌మెంట్‌లో వంటగ్యాస్ సిలెండర్ ప్రమాదంపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం



పాలకొల్లులో మాక్‌డ్రిల్ చేస్తున్న ఫైర్ సిబ్బంది

నరసాపురం: ఇళ్లల్లో వంట గ్యాస్ సిలండర్ల వినియోగంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని నరసాపురం అగ్నిమాకశాఖ అధికారి పి.రామ్మూర్తి సూచించారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా ఆదివారం పట్టణంలోని గాయత్రి టవర్స్, కిరణ్మయి టవర్స్ తదితర అపార్ట్‌మెంట్స్ వద్ద అగ్నిప్రమాదాలపై అవగాహనా కల్పించారు. ముఖ్యంగా అపార్ట్‌మెంట్ వాసులకు గ్యాస్ సిలెండర్లు ప్రమాదవశాత్తు లీకై అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు మంటలను ఎలా అదుపు చేయాలో? వివరించారు. డెమో ద్వారా మంటలు ఆర్పడం చూపించారు. వంటగ్యాస్ వినియోగం అంశంలో ప్రమాదాలు జరగకుండా ఎలా వ్యవహరించాలో? చూపించారు.

పాలకొల్లులో..

పాలకొల్లు సెంట్రల్: అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా మూడో రోజు పట్టణంలోని అపార్ట్‌మెంట్లలో అగ్నిమాపక సిబ్బంది మాక్ డ్రిల్ నిర్వహించారు. ఆదివారం సూర్య టవర్స్, సాయిశ్రీ అపార్ట్‌మెంట్లలో స్థానిక ప్రజలకు అగ్నిమాపక ప్రమాదాలపై వివరించారు. ఎల్‌పీజీ వాడకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై, వంటగదిలో ఎల్‌పీజీ లీకైనప్పుడు ఏ విధంగా నిర్మూలించాలో? డెమో ద్వారా వివరించారు. కార్యక్రమంలో సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి వైవీ జానకిరామ్, ఫైర్ సిబ్బంది, మట్టపర్తి హనుమంతురావు, జి.రామోహనరావు, జె.కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా లక్షతులసి, కుంకుమ పూజలు

నరసాపురం రూరల్: మండలంలోని చిట్లవరంలో ఉన్న శ్రీరుక్మిణీ సత్యభామా సమేత మదన గోపాల స్వామి ఆలయ పున ప్రతిష్ట వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని లక్ష తులసి సహిత కుంకుమపూజను నిర్వహించారు. ఆదివారం ఆలయ ఆవరణలో ఈ కార్యక్రమం చేయడంతో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ నక్కా శ్రీనివాస్, చల్లా భాస్కర్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

కవురు శ్రీనివాస్‌కు సన్మానం



కవురు శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న దృశ్యం

వీరవాసరం: స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎమ్మెల్సీగా గెలుపొందిన జెడ్పీ చైర్మన్ కవురు శ్రీనివాస్‌ను యూటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. రాబోయే కాలంలో మరిన్ని ఉన్నత స్థానాలు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. ప్రస్తుతం ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు జీవీవీ రామానుజరావు, జీవీ రమణరావు, సీహెచ్ కుమారబాబ్జి, ఎం.శ్రీనివాసరావు, బి.కృష్ణారావు, నుదురుపాటి భానుమూర్తి, వి.భాస్కరరావు, పంపన సాయిబాబా, బి.అచ్చియ్య, ఎం.దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

కాళ్లకూరులో అన్నసమారాధన

కాళ్ల: కాళ్లకూరులో ఉన్న శ్రీశ్రీ పోలేరమ్మ జాతర మహోత్సవం సందర్భంగా ఆదివారం అఖండ అన్నసమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు పాల్గొన్నారు. అనంతరం పోలేరమ్మ అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి జాతర మహోత్సవాల్లో భాగంగా దాతలు, భక్తుల సహకారంతో ఏర్పాటు చేసిన సమారాధనలో పీవీఎల్ పాల్గొని భక్తులకు వడ్డన చేశారు. కాళ్లకూరు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ దండు కృష్ణంరాజు, పార్టీ నాయకులు వేగేశ్న విజయ రామరాజు, పెనుమత్స భరత్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

విలీనం పేరుతో ఉపాధి పనులు లేక అవస్థలు

భీమవరం అర్బన్: మునిసిపాలిటీలో తాడేరు విలీనం పేరుతో ఉపాధి హామీ కూలీలకు పని కల్పించకపోడం వల్ల కూలీలకు ఎంతో నష్ట కలుగుతుందని, వారికి వెంటనే ఉపాధి పనులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జక్కంశెట్టి సత్యనారాయణ, భీమవరం మండల సీఐటీయూ కార్యదర్శి ఇంజేటి శ్రీనివాస్ కోరారు. తాడేరులో ఆదివారం ఉపాధి హామీ కూలీల సమావేశం ఎస్.సుందరమ్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ, శ్రీనివాస్ మాట్లాడుతూ 2021 వరకు ఉపాధి హామీ పనులను కల్పించారన్నారు. భీమవరం మునిసిపాలిటీలో గ్రామాన్ని విలీనం చేసేందుకు సన్నాహాలు చేయడంతో అప్పటినుంచి ఉపాధి హామీ కూలీలకు పని దినాలను కల్పించడం లేదన్నారు. వేసవిలో ఈ పనులు ప్రతి కుటుంబానికి ఎంతో కీలకమని, వెంటనే పనులు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. తిరుమల వాసు, బొక్క శ్రీనివాస్ పాల్గొన్నారు.

కోకోనట్ మర్చంట్స్ నూతన కార్యవర్గం ఎంపిక



కోకోనట్ మర్చంట్స్ నూతన కార్యవర్గం

పాలకొల్లు సెంట్రల్: పాలకొల్లు కోకోనట్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా రెండో సారి కోట శేషబాబును ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఆదివారం కోకోనట్ మర్చంట్స్ అసోసియేషన్ భవనంలో సంఘ నూతన కార్యవర్గం ఎంపిక చేశారు. నూతనంగా ఎంపికై న సభ్యులతో ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కారుమూరి నరసింహరావు ప్రమాణ స్వీకారం చేయించారు. అధ్యక్షునిగా కోట శేషబాబు, సెక్రటరీ ఇనుకొండ తాతాజీ, ట్రెజరర్ మాటూరి సోమేశ్వర రామ్‌కుమార్, 2024–25 సంవత్సరానికి గానూ కఠారి నాగేంద్రకుమార్ అధ్యక్షునిగా కొనసాగుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో చివటపు నాగేశ్వరరావు, నెక్కంటి సత్యనారాయణ, లంకలపల్లి సత్యరమేష్, గుండుమోగుల శ్రీనివాస్, అంగర గోపాల్‌రావు, దేవరపు లక్ష్మీనారాయణ, ఇనకొండ రంగారావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అష్టోత్తర శత కలశాభిషేకం

భీమవరం (ప్రకాశంచౌక్): హౌసింగ్ బోర్డు కాలనీలోని శ్రీ పద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి మందిరం వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం ఉదయం అష్టోత్తర శత కలశాభిషేకం ఘనంగా నిర్వహించారు. బుద్ధరాజు వెంకటరామకృష్ణ వెంకటపద్మావతి దంపతులు కలశాభిషేకం పూజలు చేశారు. రాత్రి తాటికొండ కొటేశ్వరరావుగుప్త, సీత మహాలక్ష్మి దంపతులు ఉభయ దాతలుగా స్వామివారి గరుడవాహన సేవలో కాలనీ తిరువీధుల్లో ఊరేగారు. అధ్యక్ష, కార్యదర్శులు కంతేటి వెంకటరాజు, కుక్కల బాలవెంకతరత్నం, సభ్యులు సరిపిడకల రామారావు, జానపాటి మధుసూదనరావు, కడలి వెంకటేశ్వరరావు, అల్లం రమేష్, మట్టా నళిని మోహన్, సూర్యనారాయణరాజు, జయకుమార్, ఫణి ఏర్పాట్లు పర్యవేక్షించారు.

సాక్షి

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు

వ్యాపార, ఉద్యోగ, ఇతరంగా ప్రకటనలు

శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

నరసాపురం డివిజన్

9010223729 (ఆచంట)

9010201609 (నరసాపురం)

9505507552 (పాలకొల్లు)

Office mail : tpgadvt@gmail.com